స్నేహితుల మధ్య గొడవ.. ఒకరి హత్య

ఆకాశ సింగ్ (ఫైల్)

మల్కాజిగిరి ఏప్రిల్ 6 : స్నేహితుల మధ్య జరిగిన గొడవలో ఒకరు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలికి ఆకాశ్ సింగ్(29), ప్రైవేట్ గా పని చేస్తుంటాడు. శనివారం జడ్జీఎస్ గ్రౌండ్‌లో తన స్నేహితుడు కిషన్ తో మాట్లాడుతుండగా మరో స్నేహితుడు షారుక్ వచ్చి వారితో కూర్చొని మాట్లా డుకుంటున్నారు. ఇంతియాజ్ షారుక్ కు ఫోన్ చేశాడు. అయితే షారుక్ ఫోన్ ఎత్తక పోవడంతో వీరందరూ జడ్జీఎస్ గ్రౌండ్‌లో ఆకాష్‌సింగ్‌తో ఉన్నారని అనుమానం వచ్చింది. ఆదివారం తెల్లవారుజామున జడ్జీఎస్ గ్రౌండ్‌కు ఇంతి యాజ్ వచ్చాడు. షారుక్ ని ఫోన్ ఎందుకు ఎత్తడంలేదని అడిగాడు. నువ్వు ఆకాశ సింగ్ తో కలిసి తిరిగితే చెడిపోతావు అని హెచ్చరించాడు. వీరు మాట్లాడు తుండగా పక్కనే ఉన్న ఆకాశ సింగ్ ఇంతియాజ్ తో గొడవ పడ్డాడు. ఇంతియాజ్ పక్కనే ఉన్న సిమెంట్ ఇటుకని తీసుకొని ఆకాశసింగ్ తలపై బలంగా కొట్టాడు. తీవ్ర గాయాలైన ఆకాష్ సింగ్ అక్కడే పడిపోయాడు. తర్వాత ఇంతియాజ్ తన తమ్ముడు షారుక్‌ను తీసుకొని పారిపోయాడు. జరిగిన విషయం కిషన్ ఆకాష్ సింగ్ ఇంట్లో చెప్పడు. వెంటనే కుటుంబ సభ్యులు అక్కడకు వెళ్లి తీవ్ర గాయా లతో పడి ఉన్న ఆయనను దగ్గరలోని రాఘవేంద్ర హాస్పిటల్ కి తీసుకుపో యారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందాడు.

దూల్‌పేటలో శ్రీరామనవమి శోభాయాత్రలో పాల్గొన్న భక్తజనం

రౌడీషీటర్లపై బహిష్కరణ వేటు

నేరస్తులకు పోలీసుల హెచ్చరికలు

శివారులలో రౌడీషీటర్ల ఆగడాలపై నిఘా

రాచకొండలో ఇద్దరు రౌడీల నగర బహిష్కరణ

సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): నేరాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే రౌడీషీటర్లపై రాచకొండ పోలీసులు బహిష్కరణ వేటు వేస్తున్నారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ మైండ్‌సెట్ మార్చు కోవాలంటూ సూచనలు చేస్తూ వస్తున్నారు. అందులో కొందరు తమ ప్రవర్తనను మార్చుకుంటూ నేరాలకు దూరంగా ఉంటుండగా మరికొందరు మాత్రం నేరాలే తమ వృత్తిగా రెచ్చిపోతున్నారు. అలాంటి వారిని గుర్తించి నగర బహిష్కరణ చేస్తున్నారు. సాధారణంగా శివారులలో రౌడీషీటర్లు తక్కువగా ఉంటారు, రౌడీషీట్లు నమోదైన వారు చాల మంది అణిగిమనిగి ఉంటారు. రౌడీషీట్ నమోదైతే పోలీసుల నిఘా నిరంతరం తమపై ఉంటుందని, తమ ప్రాంతంలో ఏ గొడవ జరిగినా, పండుగలు, ముఖ్య సమావేశాలు ఇలా ఏదీ ఉన్నా ముందుగా తమనే ఠాణాకు పోలీసులకు పిలుస్తారని చెబుతుంటారు. ఈ క్రమంలోనే నేరాలకు దూరంగా ఉంటూ తమపై పడ్డ రౌడీషీట్లను మంచి ప్రవర్తన తో తొలగించుకునేందుకు చాల మంది తమ వంతు కృషి చేస్తుంటారు. ఓల్డ్‌సిటీ వాతావారణంతో సంబంధాలున్న పహాడీషీర్, బాలాపూర్, ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలలో కొందరు రౌడీషీటర్లు భయం లేకుండా ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంటారు. ఇలాంటి వారిపై పోలీసులు నిఘా పెట్టి వారి ఆగడాలను ఆటకట్టిస్తున్నారు. ఎక్కువగా కేసులు నమోదైన రౌడీషీటర్ల చిట్టాను తీస్తున్నారు. పలుమార్లుజైలుకు వెళ్లి వచ్చినా వారి ప్రవర్తనలో మార్పు కన్పించకపోవడంతో అలాంటి వారిని నగరానికి దూరంగా ఉంచాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు నిర్ణయం తీసుకు న్నారు. అలాంటి వారిపై సెక్షన్ 261 సిటీ పోలీస్ యాక్ట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇటీవల ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేస్తూ రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఇలాంటి చర్యలు తీసుకుంటూ రౌడీలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రవర్తన మార్చుకోని రౌషీటర్లపై నిరంతరం నిఘా పెడుతూ వారిని కట్టడి చేస్తున్నారు. నేరాలు చేసే వారికి రాచకొండ పరిధిలో తావు లేకుండా చేసేందుకు అన్ని విభాగల పోలీసులు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు ఏమి చేస్తున్నారు, వారి రోజు వారి కార్యకలాపాలపై ఆరా తీస్తున్నారు.

పదుల సంఖ్యలో కేసులు..!

ఇటీవల ఇద్దరు రౌడీషీటర్లను రాచకొండ సీపీ సుధీర్‌బాబు నగర బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో రాజేష్ అలియాస్ మెంట్ రాజేష్‌పై 19 కేసులు ఉన్నాయి. ఇందులో 4 హత్య కే సులు కూడా ఉన్నాయి, అలాగే సురేందర్ అలియాస్ సూరి అలియాస్ మెహీన్‌పై 21 కేసులు ఉన్నాయి, ఇతనిపై కూడా పలు హత్య కేసులు నమోదయ్యాయి. బెదిరింపులు, హత్యలు, హత్య యత్నాలు, దాడులకు సంబంధించిన పలు కేసులలో ఈ రౌడీషీటర్లు పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చారు. అయితే జైలుకు వెళ్లి వచ్చిన తరువాత మరో నేరం చేయకుండా ఉంటూ తమ నేర ప్రవర్తిని మార్చుకునేందుకు చాల మంది నేరస్తులు ప్రయత్నిస్తుంటారు. కాని అందుకు భిన్నంగా ఈ ఇద్దరు రౌడీషీటర్లు నేరాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినా తమ ప్రవర్తనను మార్చుకోకుండా, మరిన్ని నేరాలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేయడంతో ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేశారు.

గంజాయి..ఒడిశా నుంచి హర్యానాకు

రూ.1 కోటి విలువ చేసే సామగ్రి స్వాధీనం

ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి

ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

శామీర్‌పేట, ఏప్రిల్ 6 : ఒరిస్సా నుంచి హర్యానాకు తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని బాలానగర్ ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. దాదాపు 273 కిలోల గంజాయితో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అందుపులోకి తీసుకున్నారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డీసీపీ వివరాలు వెల్లడించారు. పంజాబ్‌కు చెందిన నగరంలోని బోయిన్‌పల్లిలో నివాసం ఉంటు పర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్‌శర్మ వృత్తి రీత్యా తన బొలోరో వాహనంతో బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యా నాకు చెందిన సన్నీ డ్రైవర్‌గా, బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యానాకు చెందిన మనీష్‌కుమార్ హెల్పర్‌గా ప్యాకర్స్ ఆండ్ మూవర్స్‌గా పని చేస్తున్నారు. ప్రవృత్తిగా గంజాయి అమ్మకం, రవాణ వంటి మాదకద్రవ్యాల్లో ముఠా సభ్యులుగా పని చేస్తున్నా రు. కాగా పర్దీప్‌కుమార్ హర్యానాకు చెందిన (గతంలో ఎన్‌సీబీ కేసులో శిక్ష పడిన వ్యక్తి) సాహిల్‌తో కలిసి ఒరిస్సా నుంచి హర్యా నాకు పెద్దమొత్తంలో తరలించేందుకు ఒరిస్సాకు చెందిన సప్లయర్ సుభాష్ బిస్వాస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. మార్చి 31న కొనుగోలు చేసిన గంజాయిని ప్యాకర్స్ అడ్ మూవర్స్‌గా పని చేస్తున్న ముసుగులో ఎండు గంజాయిని తరలించేందుకు పథకం పన్నారు. ఆదివారం హైదరాబాద్ మీదుగా వెళ్ళున్న ఈ ముఠాను పక్కా సమాచారంతో బాలానగర్ ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు ఆదివారం తెల్లవారు జామున శామీర్‌పేట ఓఆర్‌ఆర్ వద్ద వాహనాన్ని పట్టుకుని తనిఖీ చేశారు. మొత్తం రూ.1 కోటి ఒక లక్ష విలువ చేసే దాదాపు 273 కిలోల గంజాయి, బోలోరో వాహనం, 7 సెల్ ఫోన్లు, ఒక జియో డాంగిల్‌తో పాటు తరలిస్తున్న పర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్‌శర్మ, సన్నీ, మనీష్‌కుమార్ ముగ్గురు వ్యక్తులను అందుపులోకి తీసుకున్నారు. ముఠా సభ్యులైన మరో సాహిల్, సుభాష్ బిస్వాస్‌లు పరారీలో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. కాగా సన్నీపై పోలీసులపై దాడి కేసు హర్యానాలో, సాహిల్‌పై ఎన్‌సీబీ కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఎస్‌వోటీ శ్రీనివాస్, సైబరాబాద్ ఎస్‌వోటీ అడిషనల్ డీసీపీ పి. విశ్వ ప్రసాద్, ఏసీపీ రాములు, సీఐలు ఎస్. శ్రీనాథ్, శివకుమార్, డీఐ గంగాధర్, ఎస్ఐలు ధశరత్, హారిక, పరశురామ్, సిబ్బంది పాల్గొన్నారు.

శామీర్ పేట్ ఓఆర్ఆర్ వద్ద ..

శామీర్ పేట్, ఏప్రిల్ 6 : ఇతర ప్రాంతాల నుంచి నగరానికి తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఓటీ శామీర్ పేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి గంజాయిని తరలిస్తున్న పక్క సమాచారంతో ఎస్ఓటీ శామీర్ పేట్ పోలీసులు శామీర్ పేట్ ఓఆర్ఆర్ వద్ద ఆదివారం తెల్లవారు జామున సుమారు 300 కిలోల గంజాయిని పట్టుకున్నారు. కొంత మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. పూర్తి వివరాలను సాయంత్రం ప్రెస్ మీట్ లో వెల్లడించనున్నట్లు సీఐ శ్రీనాథ్ తెలిపారు.

దేవాలయంలో ఐఫోన్ చోరీ

వెంగళరావునగర్, ఏప్రిల్ 6 దేవాలయంలో భక్తురాలి బ్యాగ్ లోని ఐ ఫోన్ చోరీకి గురైన సంఘటన ఎస్.ఆర్.నగర్ పోలీసుస్టే షన్ పరిధిలోని బల్కంపేట్ లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మణికొండ అల్కాపూర్ కు చెందిన భక్తురాలు జి. అనిత (44) శని వారం ఉదయం 11 గంటలకు తన కుమార్తె తో కలిసి బల్కంపేట్ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయానికి వెళ్లింది. కాళ్లు కడుక్కుని ఆలయంలోకి ప్రవేశించిన తర్వాత బ్యాగ్ తెరిచి చూడగా అందు లోని ఐఫోన్ 15 ప్రో సెల్ ఫోన్ కనిపిం చలేదు. సెల్ ఫోన్ చోరీకి గురైందని గ్రహించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వ్యక్తి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 6: భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపో వడంతో మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. శాస్త్రీపు రం కింగ్స్ కాలనీకి చెందిన అబ్దుల్ వహీద్(40) భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటు న్నాడు. మద్యానికి బానిసై కుటుంబాన్ని సరిగ్గా చూసుకోవడం లేదు. ఇదే విషయమై తరచూ భార్యాభర్తల మధ్య గోడవలు జరుగుతున్నాయి. ఈ నెల 2వ తేదీన సైతం గోడవ జరగడంతో భార్య పిల్లలను తీసుకోని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన అబ్దుల్ వాహిద్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ఒకే రోజు 284 మంది మందుబాబులు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ఒకే రోజు 284 మంది మందుబాబులను టాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. వీరంతా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో దొరికిపోయారు. పట్టుబడిన వారిలో 248 మంది ద్విచక్రవాహనదారులు ఉండగా, 9 మంది త్రిచక్రవాహనదారులు, 27మంది నాలుగు చక్రాల వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా బ్లడ్ అల్కహాల్ కాన్సంట్రేషన్(బీఏసీ) రేంజ్ 200ఎంజి/100 ఎంఎల్ నుంచి 500ఎంజి మధ్య 21మంది ఉన్నారని, బీఏసీ రేంజ్ 500ఎంజిల కంటే ఎక్కువగా ఉన్నవారు 12మంది ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు పట్టుబడిన వాహనదారు లందరినీ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు.

డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

మరో ముగ్గురికి గాయాలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న నలుగురు వ్యక్తులను డీసీఎం ఢీ కొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలైన సంఘటన పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాందేడ్ మహారాష్ట్ర కినాల గ్రామానికి చెందిన షేక్‌అయూబ్ (35) దంపతులు ఇద్దరు పిల్లలుతో కలిసి బతుకు తెరువు కోసం నగరానికి వలస వచ్చి మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలో జీవనం సాగిస్తున్నారు. కాగా శనివారం సాయంత్రం పనులు ముగించుకొని తన తోటి స్నేహితులు ఉత్తరప్రదేశ్ కు చెందిన రోషన్ గుప్తా, రవి గుప్తా, శివకాంత్ లతో కలిసి వారి ఇండ్లకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో చర్మాస్ నుంచి వచ్చిన డీసీఎం నలుగురిని వెనకనుంచి ఢీకొట్టింది. షేక్ అయూబ్ పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.

బావను చంపిన బావమరిది

మెహిదీపట్నం, ఏప్రిల్ 6 దొంగిలించిన బైక్‌ను అమ్మి తనకు షేర్‌ఇవ్వాలంటూ బామ్మర్దిపై ఒత్తిడి తేవడంతో క్షణికావేశంలో బావను బావమరిది చంపేసిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్కొండ ప్రాంతంలో నివసించే ముఖిత్, సమీ ర్‌లు బావాబామ్మర్దులు.. ముఖిత్ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించాడు. దానిని అమ్మి తనకు డబ్బులు ఇవ్వాలని బామ్మర్ది సమీర్ కు చెప్పాడు. ఈ డబ్బులు విషయంలో ఆదివారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఆవేశంలో సమీర్ తన బావ ముఖిత్ పై బ్లేడ్ తో దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఆల్ సబ హోటల్ ఎదురుగా హత్య జరగడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గోల్కొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

చిన్నారి పాదాలకు నమస్కరిస్తున్న స్వామి రామ్‌దేవ్ బాబా

పతంజలి యోగా పీఠంలో 31వ సన్యాస దినోత్సవం

సిటీబ్యూరో, ఏప్రిల్ 06 (నమస్తే తెలంగాణ): పతంజలి యోగా పీఠంలో నిర్వహించిన స్వామి రామ్‌దేవ్‌మహారాజ్31వ సన్యాస దినోత్సవం పవిత్ర నవరాత్రి యజ్ఞం, వేద పూజలు, కన్యా పూజలతో ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆరుగురు బ్రహ్మచారులు, ఒక శిష్యుడు సన్యాస దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సన్యాస జీవితం అనేది వ్యక్తిగతాన్ని మాత్రమే కాకుండా దేశానికీ, సంస్కృతికి కూడా మేలుచేసే దివ్య మార్గం. పతంజలి యోగా పీఠం ఎల్లప్పుడూ దేశీయ సంప్రదాయాలను, సంస్కృతిని, ధర్మాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ అభివృద్ధి దిశగా సాగుతుంది" అని తెలిపారు. అధ్యక్షుడు ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ "నవరాత్రి పర్వదినాలు భారతీయ ధర్మం, సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయి" అని అన్నారు.

దర్గాకు వచ్చి.. చెరువులోకి దిగి

జవహర్‌నగర్, ఏప్రిల్ 6 : దర్గా దర్శనం కోసం వచ్చి స్నానం చేయడానికి చెరువులోగి గల్లంతయాడు ఓ వ్యక్తి ఈ సంఘటన జవహర్నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి యాప్రాల్ కౌకూర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ సైదయ్య తెలిపిన కథ నం ప్రకారం... కౌకూర్ దర్గాకు ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ గౌస్(35), భార్య ముంతాజ్‌బేగం, ఇద్దరు పిల్లలతో కలిసి దర్శనానికి వచ్చారు. మహ్మద్‌గౌస్ సెంట్రింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల తమ్ముడి కుమారుడు చనిపోవడంతో తొమ్మిది రోజుల కార్యక్రమం అనంతరం శనివారం కౌకూర్ దర్గాకు నిద్రచేయాడానికి కుటుంబమంతా వచ్చారు. స్నానం చేయడానికని మహ్మద్ గౌస్ చెరువులోకి దిగడంతో ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయా డు. గమనించిన కుటుంబసభ్యులు గౌస్ కోసం వెతకగా ఫలితం లేకుండా పోయింది. కుటుంబసభ్యులు జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు డీఆర్‌ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టి ఆదివారం సాయంత్రం మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా శ్రీరామనవమి వేడుకలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): శ్రీరామ నవమి వేడుకలు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలనీలు, బస్తీలు, అపార్టుమెంట్లు, గెటెడ్ కమ్యూనిటీలలో సీతారాముల కళ్యాణం, అనంతరం ఉరేగింపులు నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలలో కార్యక్రమాలు జరిగాయి. ముందస్తుగానే పోలీసులు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పీస్ కమిటీ సభ్యులు, కాలనీ సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.

103 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

రేషన్ బియ్యంతో పట్టుబడ్డ డ్రైవర్

చార్మినార్, ఏప్రిల్ 5 : ప్రభుత్వం పేదల కడుపు నింపడానికి నెలవారీగా రేషన్ దుకా ణాల ద్వారా బియ్యాన్ని సరఫరా చేస్తుం ది. దాన్ని కొందరు తమ లాభసాటి వ్యాపారంగా మార్చుకుం టూ సులువుగా అక్రమర్జనకు పాల్పడుతూ బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. దక్షణ మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తెలిపారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన వికార్, అలీంలు స్థానికంగా ఉన్న రేషన్ దుకాణాల నుండి బియ్యం కొనుగోళ్లు చేస్తున్న వారి నుండి కొంత డబ్బు చెల్లించి బియ్యాన్ని సేకరిస్తు న్నారు.అలా వివిధ ప్రాంతాల నుండి సేకరించిన బియ్యా న్ని మహారాష్ట్రానికి తరలించి అధిక ధరలకు అమ్ముకుంటు కున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు జోరుగా సాగుతున్న ఈ వ్యవహారంపై కన్నేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు సమా చారం అందడంతో ఆదివారం వికార్ ఇంటిపై సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి దాడి చేశారు. దాడులలో సుమారు రూ.4 లక్షల విలువైన 103 క్వింటాల బియ్యాన్ని తరలించడానికి సిద్ధంగా ఉన్న డీసీఎం వాన్ తోపాటు డ్రైవర్ మహమ్మద్ యూసుఫ్ (45)ను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు వికార్,అలీమ్ లు పారిపోయారని డీసీపీ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్.
NT-330718

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-329871

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: కాశీ యాత్ర: 2 జూన్, 10 క్షే, Ac స్లీపర్ బస్ రూ. 20,000/-; రామేశ్వరం యాత్ర: 16 జూన్, 20 క్షే, 13 రో, Ac స్లీపర్ బస్ రూ. 18,500/- @ 9676637578.
NT-329241

PLOT FOR SALE

★చౌటుప్పల్‌కి దగ్గరలో విజయవాడ హైవేకి ఆనుకుని ఉన్న DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో గజం కే. 9 వేలు మాత్రమే. రోడ్లు, కరెంట్, డ్రైనేజ్, పార్కులు అన్నీ అభివృద్ధి చేసిన ఈ వెంచర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9948047653.
NT-329226

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319.
NT-331081

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151.
NT-331084

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-330671

★చేర్యాలలో ఒక ప్లాట్ 121 Sq.yds. కేవలం 2,42,000/- మాత్రమే. 2 ప్లాట్లు తీసుకోండి -ఒక బైకు ఉచితంగా పొందండి. ఫర్ సైట్ విజిట్ కాల్: 7702925337, 8919302962.
NT-329242

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899.
NT-336402

WANTED

jobs Apply Now!

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883.
NT-329224

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

TEACHER RECRUITMENT

★VERITAS SAINIK SCHOOL, Hyderabad Teacher Recruitment (2025-2026), Required (For All Subjects): Mother Teachers (Pre-Primary), Primary Teachers, Trained Graduate Teachers, Post Graduate Teachers. Subjects: English, Telugu, Hindi, Mathematics, Abacus, Science, Social Science, Computer Science, GK, Dance, Art & Craft, Library, PET (Physical Educator): Cricket, Football, Eligibility: NTT/ Montessori/D.Ed./B.Ed./TPT/ HPT/ B.Li.Sc/B.P.Ed/M.P.Ed; TET/CTET Qualified; CBSE Experience; Sainik School Experience (Preferred). Send CV: hrvsshyd@gmail.com; Cell: +91 9281451379. Refer www.veritassainikschool.com
NT-MBNR

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (18% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

రంగారెడ్డిజిల్లా : 9182777805 | మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777209 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | అమీర్‌పేట్, పంజాగుట్ట : 9182777126 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

**ఇ-వేలం అమ్మకం